**Press Release**
**07.03.2025**

# "Passenger Safety is Our Priority"

## HMRL MD Mr. NVS Reddy at NRSC Safety Week Celebrations

Addressing the National Safety Week celebrations at NRSC (National Remote Sensing Centre), HMRL MD Mr. NVS Reddy stressed that world-class safety measures in all aspects have ensured no untoward incidents so far in Hyderabad Metro. He stated that innovations, modern ideas, and safe engineering practices have made Hyderabad Metro Rail achieve global safety standards.

As the chief guest at the 54th National Safety Week event held today at NRSC in Hyderabad, Mr. NVS Reddy explained the safety measures undertaken in the Hyderabad Metro Rail system. He emphasized that the Metro Rail construction was done not just from an engineering perspective but also as a societal initiative aimed at larger public benefit. He pointed out that Hyderabad Metro is the world's largest metro rail project to be taken up under the Public-Private Partnership (PPP) model; and overcoming numerous complex challenges, it delivered an excellent transportation system for the public.

Mr. NVS Reddy highlighted that safety is not merely about following regulations; it is a responsibility and commitment. He mentioned that analysing and assessing risks at every stage of the project helped prevent many potential hazards right at the design phase itself. Remarkably, there have been no accidents during or after the construction of the Hyderabad Metro project, whish is a record. As a result, the prestigious ROSPA Gold Awards, given internationally in Glasgow, UK, have been awarded to the Hyderabad Metro for three consecutive years.

Additionally, Hyderabad Metro was the first in India to utilize advanced CBTC (Communication-Based Train Control) technology, setting an example for other metro systems in the country. Speaking about NRSC, which is an ISRO affiliate, Mr. Reddy highlighted its role in prioritizing safety while driving innovation to elevate India to greater heights.

During the event, NRSC Director Dr. Prakash Chauhan emphasized that this year's Safety Week theme includes not only safety but also the well-being and welfare of employees and staff. The event was attended by NRSC Deputy Director Mrs. Padmavati, senior scientists, and officials.

--0—

**పత్రికాప్రకటన**

**07.03.2025**

**సురక్షితమైన ప్రయాణం, ప్రయాణికుల భద్రత మా ప్రాధాన్యత**

**ఎన్ ఆర్ ఎస్ సి భద్రతా వారోత్సవాలలో ప్రసంగించిన మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి**

మెట్రో స్టేషన్లలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన భద్రత చర్యలు చేపట్టడం వల్ల ఇప్పటి వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు, శాస్త్రీయమైన ఇంజనీరింగ్ విధానాలతో ముందుకు వెళ్లడం వల్ల హైదరాబాద్ మెట్రో రైల్ ను ప్రపంచ దేశాల సాంకేతిక పరిజ్ఞానానికి దీటుగా నిలపగలిగామని ఆయన వెల్లడించారు. బాలానగర్ లో ఉన్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్ సి) లో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో  మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ వ్యవస్థలో చేపడుతున్న భద్రతా చర్యలను వివరించారు.

మెట్రో రైల్ నిర్మాణాన్ని కేవలం ఒక ఇంజినీరింగ్ కోణంలోనే కాకుండా, ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న సామజిక అంశంగా చేపట్టామని  అయన తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టిన ప్రపంచంలోనే మొట్టమొదటిదైనా హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎదురైనా అనేక క్లిష్టతరమైన సవాళ్ళను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ, ప్రజలకు ఒక గొప్ప రవాణా వ్యవస్థను అందించగలిగామని ఆయన చెప్పారు. భద్రత అంటే కేవలం నిబంధనలకు అనుగుణంగా ఉండటం మాత్రమే కాదు; ఒక బాధ్యత, నిబద్ధతలతో ఈ ప్రాజెక్ట్ ను మెరుగైన సాంకేతిక వ్యవస్థతో తీసుకురాగలిగామని చెప్పారు. ప్రాజెక్ట్ యొక్క ప్రతి దశలో, ప్రమాద విశ్లేషణ, ప్రమాద అంచనా వేయడం వల్ల డిజైన్ దశలోనే చాలా ప్రమాదాలు రాకుండా నివారించగలిగామని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

 హైదరాబాద్ మెట్రోలో నిర్మాణం సమయంలో కానీ, ఆ తర్వాత కానీ ఇప్పటి వరకు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని ఇది ఒక రికార్డని ఆయన వెల్లడించారు. అందువల్ల ప్రతిష్టాత్మకమైన స్కాట్లాండ్ లోని గ్లాస్గో నగరంలో అంతర్జాతీయంగా ఇచ్చే 'రోస్పా గోల్డ్' అవార్డులు వరుసగా మూడు సంవత్సరాలు పొందామని ఆయన తెలిపారు. మెట్రో రైలు ఆపరేషన్ భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపడుతూనే, అధునాతమైన సిబిటీసీ టెక్నాలజిని మొదటి సారిగా తాము వినియోగించి, దేశంలోని మిగిలిన మెట్రో లకు ఆదర్శవంతంగా నిలవగలిగామని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.  ఇస్రో కి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్ఆర్ఎస్ సి భద్రతా చర్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూనే, కొత్త ఆవిష్కరణలతో దేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ భద్రతతో పాటు, ఉద్యోగులు, సిబ్బంది  శ్రేయస్సును కూడా ఈ సారి భద్రతా వారోత్సవాలలో ఇతివృత్తంగా జోడించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు.  ఎన్ ఆర్ ఎస్ సి లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి భద్రత, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. వికసిత భారత్ లక్ష్యానికి సంక్షేమం, భద్రత మూలాధారమని ఆయన అన్నారు.  ఎన్ ఆర్ ఎస్ సి డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి పద్మావతి, సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

--0—


NRSC/ISRO, Balanag
Hyderabad
Sri. NVS Reddy
Smt. Padmavathy C S







